**పత్రికాప్రకటన** **కాకినాడ, ఆగస్టు 3, 2019.**

రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళులేని పేద వారికి రాష్ట్రంలో 25 లక్షల మందికి ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి నిర్ణయించినందున జిల్లాలో ప్రభుత్వ భూములు గుర్తించాలని జాయింట్ కలక్టరు-2 జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారంనాడు కాకినాడ కలక్టరేట్ లో మున్సిపల్ కమీషనర్లు , హౌసింగ్, టిడ్ కో అధికారులతో ఇళ్ళ స్థలాలను ప్రభుత్వ భూములు గుర్తింపు పై సమీక్షించారు. ఈ సందర్భంగా జేసి-2 జి.రాజకుమారి మాట్లాడుతూ దేవాదాయ, ఎపిఐఐసి, ఇరిగేషన్ భూములు జిల్లాలో గుర్తించి వివరాలు కలక్టరేట్ కు అందజేయాలన్నారు. దేవాదాయ శాఖ భూములు కొనుగోలు చేసి లబ్దిదారులకు ఇవ్వడం జరుగుతుందని, ఎక్కడెక్కడ భూములు ఉన్నాయనే వివరాలు సమర్పించాలన్నారు. మండల స్థాయిలో తహాశిల్దార్లు దేవాదాయశాఖ ఇన్ స్పెక్టర్లు కలిసి భూమి వివరాలు సేకరించాలన్నారు. మున్సిపాలిటీల్లో లబ్దిదారుల జాబితా ఉన్నందున భూములు గుర్తించాలన్నారు. అర్బన్ ప్రాంతాల్లో 1.40 లక్షల మంది లబ్దిదారులకు 300 ఎకరాల భూమి సేకరించాలని ఆమె తెలిపారు. జిల్లాలో సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాల ప్రోజెక్టుకు మున్సిపాలిటీల్లో భూములు సేకరించి ఇవ్వాలని సూచించారు. అదే విధంగా జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంటర్ నెట్ సౌకర్యం, బి.ఎస్.ఎన్.ఎల్. ఒకటి ప్రైవేట్ సర్వీసు వినియోగించాలని జేసి-2 తెలిపారు. స్పందనలో వచ్చిన అర్జీలు, ఫిర్యాదులు పరిష్కారం నాణ్యతపరంగా ఉండాలన్నారు. మున్సిపల్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతను కమీషనర్లు పరిశీలించాలని సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో ట్రైనీ కలక్టర్ ప్రతిభారాణి, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు , హౌసింగ్ పిడి వీరేశ్వరప్రసాద్, టిడ్ కో ఎస్.ఇ. పి.శ్రీనివాసరావు, కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ కె.రమేష్, మున్సిపల్ కమీషనర్లు, దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )